# 'ఇదీ ముగింపు'



వాళ్ళిద్దరూ రైలు దిగి వెళ్ళిపోయారు. గుండెలో బరువుని నింపేసి వెళ్ళిపోయారు.

అందరూ కాసేపటికి కబుర్లలోనో, నిద్రలోనో పడిపోయారు గానీ నేను... ఇంకా ఆలోచించకుండా ఉండలేకపోతున్నాను.

హరి...

హరికి ఆరేళ్ళుండొచ్చు. ముద్దుగా, బొద్దుగా ఉన్నాడు. అందంగా నవ్వుతూ అందరితోనూ సరదాగా మాట్లాడేడు. అందర్నీ ఆకట్టుకువేవాడు.

నవ్వైతే మరీను!

నా ప్రక్కన కూర్చున్నాయన- పిల్లలు బిస్కట్లు మళ్ళీ కావాలని అడిగినప్పుడు నసేమిరా తినడానికి వీల్లేదని,
ఉన్న బిస్కట్లు అయిపోతే తర్వాత ఏమీ కొనవని పిల్లల్ని ఏడిపించాడేకానీ మరొక్క బిస్కట్టుకూడా ఇవ్వలేదు. అలాంటివాడుకూడా హరిని దగ్గరకు తీసుకుని రెండు బిస్కట్లు పెట్టాడు.

మరో నలుగురైదుగురుకూడా హరికి ఏవేవో కొనిపెట్టేరు. నేనుకూడా. కూల్ డ్రింక్ కొనిచ్చేసు. హరి అందరిచ్చినవీ తీసుకున్నాడు. తీసుకొనేముందు మాత్రం తండ్రివైపు చూసేవాడు.

అతను 'ఫర్వాలేదు, తీస్కో' అని ఆప్యాయంగా అన్న తర్వాతే తీసుకొనేవాడు. అక్కడున్న వారో, నేనో చిన్న చిన్న ప్రశ్నలడుగుతున్నప్పుడు అందంగా నవ్వేవాడు. ముద్దుగా జవాబులు చెప్పేవాడు. ఆ నవ్వు, ముద్దొచ్చే ఆ మాటల్నే నేను మరువలేకపోతున్నాను.

ఎవరితోనో ఏదో మాట్లాడుతూ... మధ్యలో ఏదో గుర్తొచ్చినట్లు తండ్రి దగ్గరకు వెళ్ళి... "నాన్నా, నావిచ్చెయ్యవూ" అని అడిగాడు.

ఏమిటో అర్ధంగాక చూసాను అతనివైపు.

"ఇస్తాన్లేరా, రైలు దిగాక" అన్నాడతను హరితో.

అలా అంటున్నప్పడతని కంఠం ఆదోలా వుంది. ముఖంలో ఏదోభావాన్ని ఎంత కప్పకున్నా కప్పకోలేకపోతున్నట్లు, సర్వస్వం కొడుకే అయినట్టో మరేమో... అతని గంభీర వదనంలోని గజిబిజి ముఖ కవళికలు నాకు అర్ధం కాలేదు.

హరి మళ్ళీ అడిగాడు.

హరి మారాం భరించలేక అతను జేబులో చేయిపెట్టాడు. జేబులోంచి కొంత చిల్లర తీసి లెక్కపెట్టి హరికి ఇస్తూ "ఇందరా. సరిపోయిందా" అని అడిగాడు మురిపెంగా.

హరి వాటినందుకొని లెక్క చూసుకున్నాడు.

నేను హరినే గమనిస్తున్నాను. చేతిలో ఉన్న చిల్లర లెక్క సరిపోయినట్టుగా సంతృప్తిపడి... అంతలో ఏదో గుర్తొచ్చిన వాడిలా... "ఆ... మరి వడ్డీయో" అని అడిగేడు.

అతను మరింత మురిపెంగా నవ్వి జేబులోంచి మరో రూపాయి తీసి హరికిచ్చేడు. తర్వాత హరిని దగ్గరకు తీసుకొని ముద్దుపెట్టుకొని ఒళ్ళో కూర్చోబెట్టుకున్నాడు.

అతని కంఠం ఆదోలా వుంది. ముఖంలో ఏదో గంభీర- భావాన్ని ఎంత కప్పకున్నా కప్పకోలేకపోతున్నట్లు, సర్వస్వం



కొడుకే అయినట్టో మరేమో.. అతని గంభీర వదనంలోని గజిబిజి ముఖ కవళికలు నాకు అర్థం కాలేదు.

న్యూజెర్సీ కళాసమితి, ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక సంయుక్తంగా నిర్వహించిన 97 కథల పోటీలో సాధారణ ప్రచురణకు ఎంపికైన కథ



"సికింద్రాబాదు స్టేషన్‌కు వచ్చేటప్పుడు ఆటో వాడికివ్వడానికి చిల్లర సరిపోకపోతే వీడి దగ్గరున్న చిల్లర తీసుకున్నాను. దాన్ని వీడు అప్పకట్టాడు, వడ్డీ కూడా వసూలు చేసాడు చూశారా?" అన్నాడు నాతో అతను.

నేను హరివైపు చూసి "అవునా" అని అడిగాను. సిగ్గుపడ్డాడేమో, అప్పుడు చాలా అందంగా వుంది హరి ముఖం.

అంతవరకూ కొడుకువైపు మురిపెంగా చూస్తూ మాట్లాడిన అతని ముఖం ఆ మరుక్షణంలోనే గంభీరంగా, ఆదోలా అయిపోయింది. మాటలు కదుపుదామనుకున్న నేను ఇంకేమీ మాట్లాడలేకపోయాను.

రైలు ఏదో స్టేషన్‌లో ఆగి మళ్ళీ బయల్దేరింది. కాసేపటికి రైలు బాగా స్పీడందుకుంది- కిటికీలోంచి గాలి రివ్వున వీస్తుంది. గాలికి ఎగిరిపోయి నుదుటి మీద పడుతున్న హరి తలను అతను చేత్తో సవరించేడు.

అప్పుడే నా దృష్టి అతని చేతులమీద పడింది. నేను పరిశీలనగా చూసాను. ఫుల్‌హాండ్స్ షర్టు చేతుల మణికట్టు దగ్గర బటన్స్ పెట్టి ఉండడంవలన నా దృష్టి ఇంతవరకూ అతని చేతుల మీద పడలేదు.

తెల్లగా, అక్కడక్కడా నల్లగా... కొంతభాగం చర్మం ముడుతలు పడినట్లుగా, కొంతభాగం బాగా సాగినట్లుగా ఉంది. అతని చేతుల్ని పరిశీలనగా చూసాక నాకు ఒళ్ళు జలదరించినట్లయింది. ఎప్పుడో ఏదో సంఘటనలో అతని చేతులు కాలినవని అర్థమైంది.

కొంతసేపటికి హరి అతని ఒడిలో నిద్రలోకి జారిపోయాడు. అతను కూడా తలవెనక్కు ఆన్చి కళ్ళు మూసుకున్నాడు. అతన్నలా చూస్తోంటే- అతను నిద్రపోవడం లేదు- గతాన్ని మననం చేసుకొని మథపడుతున్నట్టు, రాబోతున్న కన్నీళ్ళను దిగమింగుతూ మండిపోతున్న గుండెను చల్లార్చుకోడానికి ప్రయత్నిస్తున్నట్టు అనిపిస్తుంది నాకు. అందుకే నా మనసు వాళ్ళ గురించే ఆలోచిస్తుంది.

అతను అలాగే కూర్చున్నాడు. హరి నిద్రపోతున్నాడు. నేను వాళ్ళవైపే చూస్తున్నాను.

రైలులా కాకుండా కాలం ఒకే వేగంతో సాగిపోతోంది. కొంతసేపటికి రైలు వేగం తగ్గడం మొదలయ్యింది. నేను కిటికీలోంచి చూసాను.

విజయవాడ రాబోతోంది!

అతనుకూడా అప్పడే కళ్ళు తెరచి కిటికీలోంచి బయటకు చూసాడు. విజయవాడ వస్తోందనిచెప్పాను. అతను అడక్కుండానే. ఇంతకూ వాళ్ళిద్దరూ ఎక్కడకు వెళ్తున్నారో తెలుసుకోనేలేదు. అదే అడిగాను అతనిని.

"విజయవాడేనండీ"

'అలాగా, ఈ పేరు" అని అడిగాను.

"వినోద్... మీ పేరు?"

"ఆనందకుమార్"

"ఇక్కడ బంధువులున్నారా. లేక ఏదైనా పనిమీద వెళ్తున్నారా"

ఆ ప్రశ్నకు అతని ముఖంలో రంగులు మారాయి. అంతేకాదు. గతం హోరుగాలి ముఖాన్ని తాకినట్టుగా అయిపోయాడు. వెల్లువైన దుఃఖంకట్టలు త్రెంచుకున్నట్లుగా అతని గొంతుకూడా బొంగురుపోయింది.

ఆ మాత్రం అడిగితేనే అతని గుండె నిండుకుండ తొణికింది. గతం ఒలికింది. నా చూపు రాయై ఆ గుండె కుండకు తగిలిందో ఏదో, ఇంక నేనేమీ అడక్కుండానే అన్నీ అతనే చెప్పేసేదు. అలాంటి విషయాన్ని అంతలో

తెల్లగా, అక్కడక్కడా నల్లగా... కొంత భాగం చర్మం ముడుతలు పడి నట్లుగా, కొంత భాగం బాగా సాగినట్లుగా



వుంది. అతని చేతుల్ని పరిశీలనగా చూశాక నాకు ఒళ్ళు జలదరించి నట్లయింది.



ఆత్మ విశ్వాసం

రుకురుకు రుక్మిణి రమణిసుగుణ మణి ఓ రవ్వా హాయిరవ్వా అంటూ చకాచకా డాన్సు చేసి తెలుగు సినీ ప్రేక్షకుల హృదయాలలో తన స్థానం సుస్థిరం చేసుకున్నాడు పృథ్వీ. ప్రతి నాయకుని పాత్రలో ప్రతి ఒక్కరిని కట్టిపడేసిన ఆయన తనకు ఇమేజి ప్రాబ్లం లేదన్నాడు. 86 నుంచి 97 వరకు ఆర్టిస్టుగా స్ట్రగుల్ అయ్యాను ఇప్పుడు బిజీబిజీ. 2008 వ సంవత్సరం వరకూ ఊపిరి సలపని పని షెడ్యూల్స్ వున్నాయన్నారు. కె. రాఘవేంద్రరావు గారి దర్శకత్వంలో త్వరలో నటించబోతున్నాడు. ఒక ఆర్టిస్టుకు ఇంత కంటే అదృష్టం ఏముంటుంది అన్నాడు.



నెంబర్ వన్ అనలేదే

అట్నుంచి నరుక్కొచ్చినా ఇట్నుంచి నరుక్కొచ్చినా కొందరు హీరోయిన్లు సినీ జర్నలిస్టుల ప్రశ్నలకు చిక్కరు దొరకరు. మీరు నెంబర్ వన్ హీరోయినా అని ప్రశ్నించగా ఈ నెంబర్ల మీద నాకు నమ్మకం లేదంటూ గడుసుగా సమాధానం చెప్పింది బుంగమూతి బుల్లెమ్మ సౌందర్య. నాకు తెలుసు నేను మంచి చిత్రాల్లో మంచి పాత్రలు చేస్తున్నానని. అయినా నెంబర్ వన్ నేనే నని అని నేనెప్పుడూ అనుకోలేదని చమత్కార బాణం విడిచింది సౌందర్య.

అప్పుడే నా దృష్టి అతని చేతులమీద పడింది.. నేను పరిశీలనగా చూశాను. ఫుల్‌హాండ్స్ షర్టు చేతుల మణికట్టు దగ్గర బటన్స్ పెట్టి ఉండడంవలన నా దృష్టి ఇంతవరకూ అతని చేతుల మీద పడలేదు.

చెప్పేస్తాడని నేనూహించలేదు.

హరిని మేమందరం అభిమానంగా, ప్రేమగా చూడ్డం వల్లనో... ఆ కష్టంలో ఆ కాసేపటి ప్రయాణం మమ్మల్ని సన్నిహితుల్ని చేసిందో ఏమో– క్లుప్తంగానే అయినా విషయం అంతా చెప్పేడు.

మా గుండెలు కదిలిపోయేలా చెప్పేడు!

నన్నైతే కుదిపేసేడు!

చెప్పడం పూర్తయిన తర్వాత అతని కళ్ళల్లో కన్నీరుబికింది. తుడుచుకోడానికి అతనే మాత్రం ప్రయత్నించలేదు.

రైలాగింది.

నిద్రపోతున్న హరిని ఎత్తుకొని అతను వెళ్ళిపోయాడు. హరివైపు చూడలేకపోయానెందుకో.

విజయవాడలో డైరెక్షన్ మార్చుకొని రైలైతే కదిలింది గానీ నేను మాత్రం నా ఆలోచనలని మరో విషయం వైపుకి మరల్చుకోలేకపోతున్నాను.

నా చూపు ఇప్పుడు నా రెండు చేతులమీదే ఉంది. తెల్లగా, మృదువుగా, శుభ్రంగా ఉన్న నా చేతుల్ని చూసుకుంటుంటే గుర్తొస్తుంది. కాలిపోయిన అతని చేతులు కాదు. వంటింట్లో ప్రమాదవశాత్తు కాలిపోయి, బ్రతికే అవకాశం ఉందనుకున్న తరుణంలో విజయవాడలో తల్లిదండ్రుల చేతుల్లో ప్రాణాలు విడిచిన 'ఆమె' కూడా కాదు. తల్లిని కోల్పోయిన విషయం ఇంకా తెలియని చిరునవ్వుల చిన్నారి హరీ కాదు...

నా భార్య!

...కాలిపోతుంటే చూస్తూ బెంబేలు పడిపోయి అరిచానే గానీ...

కాలిపోతూ కూడా నావైపు ఆపేక్షగా చూసిన రాధవైపు పిరికివాడిలాగ, నిస్సహాయుడిలాగా బిక్కచచ్చిపోయి చూశానే కానీ... ఒక్క అడుగూ ముందుకు వేయలేదు. రాధను ఆదుకోలేదు. కాపాడుకోలేదు.

'పోతే నేనూ కాలిపోతానంతే కదా' అని 'అతనిలా' ఆర్తిగా పొదివి పట్టుకొని, అలాంటి సమయంలో ఏం చేయాలో తెలిసీ ఏమీ చేయలేదు. అందుకు కారణం తల్లిపోయినా పిల్లకు తండ్రినీ లేకపోతే ఎలా... అన్న ఆలోచన ఎంతమాత్రమూ కాదు. అందుకెందుకో అప్పుడు ధైర్యం చాల్లేదు. ఎవరో దేనికో కట్టిపడేసినట్లుగా ఆగిపోయాను. మంటల్లో నా రాధ కాలిపోతుంటే చూస్తూ ఉండిపోయాను. పిచ్చివాడిని. కాదు. పిరికివాడిని!

అందుకెన్నాళ్ళో బాధపడ్డాను. అయితే అంత వేదనా విచిత్రంగా నాలో తగ్గిపోసాగింది. రాధను కాలం దుప్పటి కప్పేస్తుంది. రాధను మరచిపోతున్నాను. కొన్నాళ్ళలో పూర్తిగా మరచిపోతానుకూడా!

అయితే ఇందాక కాలిపోయిన అతని చేతుల వెనుక జరిగిన కథ అతని ద్వారా విన్న తర్వాత కాలం దుప్పటిని తీసేసుకొని రాధ నా ముందుకొచ్చి నిలబడింది. అప్పుడే నా మనసు చెదిరిపోయింది.నా మీద నాకే అసహ్యం వేసింది. కళ్ళల్లో నీళ్ళు సుళ్ళు తిరిగాయి.

కానీ ఇప్పుడేం చేయగలను. కాలని నా చేతుల్లో బూడిదై మిగిలిన రాధను మళ్ళీ తలచుకొని, తలవంచుకొని కన్నీళ్ళొలికించడం తప్ప!

అప్పుడేమి చేయలేని నేను ఇప్పుడు మాత్రం ఇంతకన్నా ఏం చేయగలను?

ఏమీ చేయలేను!

కాదు... అప్పుడే స్ఫురించింది.

ఒకటి మాత్రం చేయగ్గలను...

దగ్గరి వాళ్ళ మాటల్ని బట్టే కాదు, నా మనసులోనూ పుట్టిన కోరిక వలన చేసుకోవాలని ఈ మధ్యనే నిర్ణయించుకున్న మళ్ళీ పెళ్ళిని చేసుకోవడం మానేయగలను!

జీవితాంతం భరించి రక్షిస్తానని మంత్రాలతో రాధకిచ్చిన మాట తప్పినందుకు... నా పిల్లలకు తల్లిని, తండ్రిని నేనే అవుతాను.

నేనే అన్నీ, అంతా అవుతాను!

– కోరుకొండ సత్యానంద్

